క్లుప్తంగా

ఘనంగా అష్టోత్తర పూజలు

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ అవరణలో సోమవారం స్వామివారి అష్టోత్తర పూజలు ఘనంగా చేశారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజన మంత్రపుష్పం, పుణ్యాహవచనం తదితర పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం ఆలయ అవరణలో అన్నసమారాధన జరిపారు. ఆలయ ఈఓ భూపతిరాజు కిషోర్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పశువుల పాక కూలి చూడి గేదెకు గాయాలు



అంబాజీపేటలో పాక కూలి గాయపడిన చూడి గేదె

అంబాజీపేట: గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అంబాజీపేట శివారు జయంతి నగర్‌కు చెందిన కుసుమ శ్రీనివాసరావు పశువులపాక ఈ నెల 1వ తేదీన కూలిపోవడంతో చూడి గేదెకు తీవ్ర గాయాలయ్యాయి. రూ.1.30 లక్షల విలువ చేసే చూడి గేదెకు గాయాలయ్యాయని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు శ్రీనివాసరావు తెలిపారు.

కాచి చల్లార్చిన నీటినే తాగాలి



లూటుకుర్రులో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మామిడికుదురు: భారీ వర్షాల కారణంగా తాగు నీరు కలుషితమవుతుందని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని లూటుకుర్రు పీహెచ్‌సీ వైద్యాధికారులు రమ్యశైలజ, స్పందన సూచించారు. ఈదరాడలో సోమవారం ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల వల్ల డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కె.ఉమామహేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీ కె.లావణ్య, ఏఎన్ఎం పి.శాంతకుమారి, ఆశ కార్యకర్తలు గంగాభవాని, కమలావతి పాల్గొన్నారు.

దోమకాటుతో ప్రాణాంతక వ్యాధులు

ఆత్రేయపురం: దోమకాటుతో ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్రేయపురం పీహెచ్‌సీ వైద్యాధికారి పి.సౌమ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో ఆమె మాట్లాడుతూ క్యూలెక్స్ దోమ కాటుతో పెద్దల్లో బోధ, చిన్న పిల్లల్లో మెదడు వాపు వ్యాధులు వంటివి వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే దోమల నివారణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ సభ్యునికి మాతృ వియోగం



యాండ్ర సూర్య కాంతం (ఫైల్)

మామిడికుదురు: మండలంలోని మాకనపాలానికి చెందిన మాజీ ఎంపీటీసీ యాండ్ర వీరబాబు మాతృమూర్తి సూర్యకాంతం(65) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు రాజోలు మండలం సోంపల్లి శ్మశానవాటికలో నిర్వహించారు. సూర్యకాంతం మృతికి మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, ఎంపీపీ కుసుమ వనజకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు, భూపతి దామోదరరావు, జక్కంపూడి వాసు, తులా గోపాలకృష్ణ, కాండ్రేగుల బాబి తదితరులు సంతాపం తెలిపారు.

ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించాలి



సత్తిబాబు కుమారుడికి నగదు అందజేస్తున్న సంఘ సభ్యులు

కొత్తపేట: ప్రభుత్వం కళాకారులను అన్ని విధాలా ప్రోత్సహించాలని కళా స్రవంతి సంగీత, వాయిద్య, నృత్య కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొమారిపాటి ఏసువెంకటప్రసాద్ అన్నారు. మండలంలోని పలివెల కళాకారుల సంఘ భవనంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన సంఘం నెలవారీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెలలో గుండె పోటుతో మృతి చెందిన వానపల్లి గ్రామానికి చెందిన డోలు వాయిద్య కళాకారుడు వెల్ల సత్తిబాబు కుటుంబానికి సంఘం తరపున రూ.5,000 అందజేశారు. సమావేశంలో సంఘ కార్యవర్గ సభ్యులు, కళాకారులు పాల్గొన్నారు.



గోపాలపురం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



అంబాజీపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ వరలక్ష్మి



మలికిపురంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు



రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అయినవిల్లి వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రజల గుండె చప్పుడు వైఎస్సార్

- వాడవాడలా ఘనంగా మహానేత వర్ధంతి కార్యక్రమాలు
- వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

రావులపాలెం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏకకాలంలో చూపించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అందుకే ఆయన ప్రజల గుండె చప్పుడుగా నిలిచిపోయారని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రాంతాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం మండలం గోపాలపురం సెంటర్, రావులపాలెం పోలీస్‌స్టేషన్ సెంటరులో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమరాజులంకలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుడు కోనాల రాజు ఆధ్వర్యంలో, వెదిరేశ్వరంలో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు బొక్కా వెంకటలక్ష్మి, మాజీ వాడపల్లి దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, సర్పంచ్‌లు అంబటి సుబ్బలక్ష్మి, దొమ్మేటి అర్జునరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, ఎంపీపీ కుసుమ వనజకుమారి అన్నారు. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం నగరం గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. అప్పనపల్లిలో కంకిపాటి సూర్యారావు, ఆదిలక్ష్మి కళావేదికలో విగ్రహానికి వేదిక వ్యవస్థాపకులు కంకిపాటి వెంకటేశ్వరరావు, తులా నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వనజకుమారి, కొండేటి చిట్టిబాబు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, తోరం భాస్కర్, జక్కంపూడి వాసు, బొలిశెట్టి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలో మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేశ్వరీదేవి



తాటిపాక సెంటరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు

మలికిపురం: రాజకీయాల్లో మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన స్వర్ణ యుగమని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని మలికిపురం కూడలిలో ఆయన వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు అడబాల బ్రహ్మాజీ ఆధ్వర్యంలో సుమారు 100 మంది వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మలికిపురంలోని ఇదే సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి జనం గుండెల్లో సుస్థిర స్థానం ఉందన్నారు. కార్యక్రమాల్లో కట్టా శ్రీనివాసరావు, బొలిశెట్టి భగవాన్, కొల్లాబత్తుల కుమార్, జిల్లా పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కట్టంశెట్టి ఆదిత్య, స్థానిక సర్పంచ్ గెద్దం రాజ్యలక్ష్మి, తులసి భాస్కరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కోళ్ల వేణుప్రసాద్, సొసైటీ మాజీ చైర్మన్ ముప్పర్తి త్రిమూర్తులు, ఎంపీటీసీ కొప్పిశెట్టి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని సఖినేటిపల్లి మార్కెట్ యార్డు సెంటర్, కృపాపేట వద్ద వైఎస్సార్ విగ్రహాలకు సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతర్వేదిపాలెంలో రాయల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీ వీరా మల్లిబాబు, యూత్ అధ్యక్షుడు నల్లి సురేంద్రరావు, సర్పంచ్ నల్లి లీలావతి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీలు నల్లి రత్నకుమార్, రాపాక దీవెన కుమారి, రుద్రరాజు చినరాజా, కోఆప్షన్ మెంబర్ బళ్ల నోబుల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి అన్నారు. స్థానిక బస్టాండ్ వద్ద వైఎస్సార్ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిద్దరూ వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీకేరావు, దొమ్మేటి సత్యమోహన్, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్, పేరి శ్రీనివాస్, మైలా ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అన్నారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని చెముడులంకలో వారిద్దరూ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చొప్పెల్లలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, ఆలమూరులో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు, సర్పంచ్ నేలపూడి లావణ్య, మడికిలో ఏఎంసీ మాజీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.

ఆత్రేయపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని పలువురు కొనియాడారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని గ్రామగ్రామాన ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పులిదిండి గ్రామంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో, ఆత్రేయపురంలో స్థానిక అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద మాజీ డీసీసీబీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్లు పచ్చమట్ల రాజగోపాలరాజు, చేకూరి కృష్ణంరాజు, ఎంపీటీసీ సరేళ్ల ధనలక్ష్మి ఆధ్వర్యంలో, ర్యాలి గ్రామంలో జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, జెడ్పీటీసీ సభ్యుడు బోణం సాయిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

కొత్తపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసినంత అభివృద్ధి, అందించినంత సంక్షేమం మరెవరూ చేయలేకపోయారని అముడా మాజీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, ఎంపీపీ మార్గాన గంగాధరరావు అన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వారిద్దరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, ఎంపీటీసీ సభ్యులు పేపకాయల బ్రహ్మానందం, నేలపూడి భీమరాజు, మోడేకుర్రు వీడీసీ కన్వీనర్ కుడుపూడి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖల అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, తులా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు అడ్డగళ్ల వెంకట సాయిరామ్, దొమ్మేటి వెంకటశివ రామన్ అన్నారు. సోమవారం స్థానిక అక్విడెక్టు పార్కులో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దాసరి కాశీ, దేశిరాజు సీతారామయ్య, కొల్లే సూర్యనారాయణ, యన్నపు పెద్ద, సాధనాల రమేష్, నాగాబత్తుల యువరాజు, కొక్కిరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి స్ఫూర్తిదాయకుడని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని తాటిపాక సెంటరులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, మెడబల రాజ్‌కుమార్, గుబ్బల మనోహర్, సూరిశెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు. రాజోలు మార్కెట్ సెంటరులో ఉన్న విగ్రహం వద్ద సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొవనాతి పుష్పలత, దార్ల పెదబాబు, మట్టా ఏడుకొండలు తదితరులు నివాళులర్పించారు.

అయినవిల్లి: మండలంలోని ముక్తేశ్వరం సెంటర్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, జెడ్పీటీసీ సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మట్టపర్తి వెంకటరమణ(పండు), సరిపల్లి కన్నబాబురాజు, గుత్తుల నాగబాబు, మిండగుదిటి రాంబాబు, టైటాస్, చెట్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.



చెముడులంకలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ తదితరులు



ర్యాలి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



అంతర్వేదిపాలెంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



పి.గన్నవరంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



కొత్తపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అముడా మాజీ చైర్మన్ డేవిడ్‌రాజు, గంగాధరరావు

విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలి



కొబ్బరి చెట్టుకు పూజలు చేస్తున్న పరిశోధన కేంద్రం అధిపతి చలపతిరావు

అంబాజీపేట: సంక్షోభంలో ఉన్న కొబ్బరి రైతులు అదనపు ఆదాయం పొందేందుకు కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎన్‌బీవీ చలపతిరావు రైతులకు సూచించారు. అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రంలో ప్రపంచ కొబ్బరి దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ముందుగా కొబ్బరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ప్రస్తుతం కొబ్బరి ధరలు హెచ్చుతగ్గుల వల్ల రైతులకు లాభాలు రావడం కష్టమన్నారు. కొబ్బరిలో విలువ ఆధారిత వస్తువులపై దృష్టి సారించాలన్నారు. రైతులు కొబ్బరిలో అంతర పంటలు సాగు చేయడం వల్ల అదనపు ఆదాయాన్ని పొందొచ్చన్నారు. కొబ్బరిలో సస్యరక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అధిక దిగుబడులు వచ్చే అవకాశాలుంటాయని చెప్పారు. తెల్లదోమ నివారణకు అవసరమయ్యే బదనికలను స్థానిక పరిశోధన కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎ.గోవర్ధన్, బి.నీరజ, ఎ.కిరీటి, జి.కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్న సమారాధన



పలివెల కొప్పేశ్వరాలయంలో నిర్వహిస్తున్న అన్నసమారాధన

కొత్తపేట: మండల పరిధిలోని పలివెల ఉమా కొప్పేశ్వరస్వామివారి ఆలయంలో ప్రముఖ అంతర్జాతీయ శిల్పి రాజ్‌కుమార్‌వుడయార్ చేతుల మీదుగా సోమవారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రసిద్ధ ఆలయాల తరహాలో మాదిరిగా ప్రతీ సోమవారం పలివెల కొప్పేశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నసమారాధన తలపెట్టారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ భక్తుల కోసం ప్రతీ సోమవారం అన్నసమారాధన నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అన్నసమారాధన కమిటీ సభ్యులు తోట వెంకటేశ్వరరావు, యెలిశెట్టి తాతాజీ, కాంతిభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ టి.సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ ఆంధ్రను విజయవంతం చేయండి



ఆలమూరులో వికసిత్ ఆంధ్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఆలమూరు: రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఏటా ఆరోగ్య సూచిక 15 శాతం మేర పెంచేందుకు ప్రవేశపెట్టిన వికసిత్ ఆంధ్రను విజయవంతం చేయాలని ఎంపీడీఓ కె.జాన్ లింకన్ కోరారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం విక్షిత్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, సుఖ ప్రసవాల సంఖ్య పెంచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి కేవీ సుబ్బరాజు, వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సువర్చలా దేవి, ఏవీవీ రాజా, బి.సూర్యానారాయణ, పి.శివప్రసాద్, వై.అరుంధతి, టీఎస్‌వీ నాగలక్ష్మి పాల్గొన్నారు.

పలుచోట్ల రక్తదాన శిబిరాలు

మామిడికుదురు: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం మొగలికుదురు, పెదపట్నంలంక గ్రామాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. పెదపట్నంలంకలో 30 మంది, మొగలికుదురులో 15 మంది యువకులు రక్తదానం చేశారు. పెదపట్నంలంక శిబిరాన్ని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. పాశర్లపూడిలంకలో సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఆలమూరు: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాన్ జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం ఆలమూరులో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి బండారు శ్రీనివాసరావు, వంటిపల్లి పాపారావు చేతుల మీదుగా రైతులకు సాంప్రదాయ దుస్తులు, పేదలకు, కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు.

రావులపాలెం: పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం స్థానిక కొత్త కాలనీలో మొక్కలు నాటారు.

కొత్తపేట: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాసరావు పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం పంచాయతీ రోడ్డులో మొక్కలు నాటారు.

అంబాజీపేట: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా సోమవారం స్థానిక కొర్లపాటివారిపాలెంలో పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మొక్కలు నాటారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు, దుప్పట్లు, చిన్నారులకు దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, గణపతి వీరరాఘవులు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, కొర్లపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం రాజోలు జనసేన ఐటీ విభాగం ఆధ్వర్యంలో మలికిపురంలో జాబ్ మేళా నిర్వహించారు. ఉద్యోగాలు పొందిన యువతీ యువకులకు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.

చోరీకి విఫల యత్నం



ఇంటి తాళాలు పగులగొట్టిన నిందితులను విచారిస్తున్న ఎస్ఐ శివకృష్ణ

పి.గన్నవరం: చిత్తు కాగితాలు ఏరుకునే నలుగురు వ్యక్తులు మండలంలోని పెదకందాలపాలెంలో ఒక ఇంటి తాళాలు పగులగొట్టారు. అది గమనించిన స్థానికులు ఆ నలుగురిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యల్లమెల్లి సత్యనారాయణ కుటుంబం జీవనోపాధి నిమిత్తం రెండేళ్ల క్రితం అండమాన్‌కు వెళ్లి అక్కడ ఉంటున్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం చెత్త ఏరుకునే ముగ్గురు వ్యక్తులు సత్యనారాయణ ఇంటి ప్రహరీ దూకి లోపలికి వెళ్లి తాళం పగులగొట్టారు. మరొక వ్యక్తి ఇంటి ఎదుట కాపలాగా ఉన్నాడు. స్థానికులు వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. పి.గన్నవరం ఎస్ఐ బి.శివకృష్ణ అక్కడకు చేరుకుని, నలుగురిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

వైభవంగా గంగాలమ్మ అమ్మవారి తీర్థం



పినపళ్లలో వేంచేసియున్న గంగాలమ్మ అమ్మవారు

ఆలమూరు: మండలంలోని పినపళ్లలో వేంచేసియున్న గంగాలమ్మ అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. గరగ రూపంలో ఉన్న అమ్మవారు ఇంటింటికీ వెళ్లగా మహిళలు నైవేద్యాలు, పసుపు, కుంకుమలు, నూతన వస్త్రాలను అందజేశారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలను సమర్పించారు. జాతర మహోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన విచిత్ర వేషధారణ, కోయ నృత్యాలు, గరగ నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగిత సుభాష్, ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ యనమదల రాణి, ఆలయ కమిటీ అధ్యక్షుడు నామాల సుబ్బారావు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



మట్టి వినాయకుడి ప్రతిమ అందిస్తున్న యువకులు

రాజోలు: వేగివారిపాలెం పెదపాలానికి చెందిన శ్రీరామ గణపతి సంఘం యువకులు సోమవారం మట్టి వినాయకుని ప్రతిమలు, వినాయక వ్రత కథ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలను చైతన్యవంతం చేయడానికే మట్టి గణనాథుడి ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని కడలి రవికుమార్, జక్కంశెట్టి నరేష్, గెద్దాడ సతీష్ తెలిపారు. మట్టి వినాయకుడిని ఆరాధించి నదులు, కాలువల్లో నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి మేలు కలుగుతుందన్నారు. ఈ ఏడాది వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని కోరారు.

కిడ్నీ బాధితుడికి రూ.50 వేల సాయం

పి.గన్నవరం: ఎల్.గన్నవరంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కొల్లు రవీంద్ర అనే యువకుడికి అదే గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు సోమవారం రూ.50 వేల సాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ పసలపూడి రామకృష్ణ, యర్రంశెట్టి రమణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

రావులపాలెం: గ్రామంలోని కొత్త కాలనీలో ప్రభుత్వ స్కూల్ పక్కన పేకాట ఆడుతున్న ఐదుగురు యువకులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు టౌన్ సీఐ జేమ్స్ రత్న ప్రసాద్ సోమవారం తెలిపారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

తాళ్లరేవు: కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్ డిమాండ్ చేసారు. సోమవారం తాళ్లరేవు మండల పాస్టర్లు పలు సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక సంతపేట సెంటర్ నుంచి చెరువుగట్టు సెంటర్ వరకూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో దడాల శాల్మన్‌రాజు, బీర జార్జిముల్లర్, పంపన ప్రసాద్, టేకుమూడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.